క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిక

పీసీపల్లి: మండల పరిధిలోని లక్ష్మక్కపల్లిలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి దద్దాల నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రగొర్ల మాల్యాద్రి, ఎర్రగొర్ల మహేష్ గోపి, చిన్న రత్తయ్య, కోడూరి శివారెడ్డి, కోడూరి వీరారెడ్డి ఉన్నారు.

హుండీ ఆదాయం రూ. 9,14,958

కొండపి (మర్రిపూడి): జాళ్లపాలెం తిరునాళ్ల సందర్భంగా హుండీల ఆదాయం రూ.9,14,958 వచ్చినట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి తెలిపారు. మండలంలోని జాళ్లపాలెంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా వచ్చినట్లు పేర్కొన్నారు.

ఈద్గా వద్ద మంచినీటి కేంద్రం ప్రారంభం



కనిగిరి రూరల్: రంజాన్ ప్రత్యేక నమాజుకు(ఈద్గా వద్దకు) వచ్చే ముస్లింల దాహార్తీ తీర్చించేందుకు కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కటికల వెంకట రత్నం, న్యాయవాది సుమైర్, బన్ను, హన్ను, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వానా ఖాలక్, పెన్నా ఏడుకొండలు, చింతం శ్రీను, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పట్ల అప్రమత్తంగా ఉండాలి

టంగుటూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ రిజర్వేషన్లు ఎత్తివేయాలని, రాజ్యాంగేతర శక్తులు టీడీపీ, బీజేపీ, జనసేన కూటముల పట్ల దళిత బహుజనులు అప్రమత్తంగా ఉండాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు అన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వామి గ్రామంలో రెండు గ్లాసులు పద్ధతి ఉందన్న విషయం మాదిగ నాయకులు తెలుసుకోవాలన్నారు. అంబేడ్కర్ తెచ్చిన రాజ్యాంగం ద్వారా ఎమ్మెల్యే అయ్యి, దామచర్ల కుటుంబం ద్వారా ఎమ్మెల్యేగా ఉన్నానని బాహాటంగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. దామచర్ల కుటుంబం గురించి తప్ప అంబేడ్కర్ గురించి తెలియదని, దళిత, గిరిజనులకు పనులు చేయాలంటే ఆయా గ్రామాల అగ్రకులాల ద్వారా వస్తేనే చేస్తానని చెప్పడాన్ని దళిత గిరిజనుల పట్ల వారికి ఉన్న ప్రేమ ఏపాటిదో తెలుసుకోవచ్చన్నారు. అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగుతూ విద్యా సంస్థల ద్వారా వేలాది పేద విద్యార్థుల జీవితాలల్లో వెలుగులు నింపుతూ దళిత గిరిజనులకు ప్రతీకగా నిలిచిన మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పత్రా బంగారం, తదితరులు పాల్గొన్నారు.



సింగరాయకొండలో ఈద్గామిట్ట వద్ద ప్రార్థనల్లో మంత్రి సురేష్



కనిగిరి ఈద్గా వద్ద దద్దాల నారాయణ, అబ్దుల్ గఫార్ తదితరులు

భక్తిశ్రద్ధలతో పవిత్ర రంజాన్



టంగుటూరు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి సురేష్



ఏఎంసీ వైస్ చైర్మన్ నివాసంలో రంజాన్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న దద్దాల నారాయణ



రంజాన్ సందర్భంగా కనిగిరి ఈద్గా వద్ద ప్రత్యేక నమాజులో ముస్లింలు

- కిటకిటలాడిన ఈద్గాలు, మసీదులు

కనిగిరి రూరల్: ముస్లింల ముఖ్యమైన పండుగ రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) గురువారం కనిగిరిలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. 30 రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం నిర్వహించుకునే రంజాన్ పండుగ అత్యంత వైభంగా జరిగింది. వేకువజామునే లేచి కాలకృత్యాలు తీర్చుకుని, కొత్త దుస్తువులు ధరించి మసీదుల వద్దకు చేరారు. పట్టణంలోని ముస్లింలంతా స్థానిక దర్గా మసీద్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి అల్లాహు అక్బర్..అల్లా హు అక్బర్. లాయిలాహ ఇల్లేల్లాహు. అల్లాహు అక్బర్..వల్లిల్లా ఇలహం అనే తక్బీర్ చదువుతూ కనిగిరి పెద చెరువు వద్ద ఉన్న ఈద్గా వద్దకు వెళ్లారు. ఈద్గా ప్రాంగణం కిటకిటలాడింది. మౌలాన ఆలీ బయాన్ చేశారు. ప్రవక్త చూపిన సత్ మార్గాలు, తోటి వారికి సహాయం చేయాలనే సేవాగుణం, రంజాన్ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ఈద్గాలో మౌలాన ఖాశిం రంజాన్ ప్రత్యేక నమాజును చదివించారు. ఈ సందర్భంగా మౌలాన ఖాశిం నియమనిష్టలతో దువా చేశారు. నమాజు అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

ముస్లింల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. రంజాన్ సందర్భంగా కనిగిరి ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో గురువారం దద్దాల నారాయణ పాల్గొన్నారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సర్వమానవ సమానత్వానికి, భక్తికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. ముస్లింలను రాజ్యాధికారంలో భాగస్వామ్యులను చేయాలనే ఉన్నత సంకల్పంతోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రిగా ముస్లింను చేశారని, శాసన మండలిలో కూడా ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించారని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కటికల వెంకటరత్నం, చింతం శ్రీను, కౌన్సిలర్లు ఎస్కే ఖాజా, సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఎస్కే ఖాశింసా, దాసరి మురళీ, పెన్నా ఏడుకొండలు, మన్సూర్, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు లతీఫ్, న్యాయవాది సుమైర్, ఫయాజ్, సయ్యద్ రసూల్, విశ్రాంత ఎంఈఓ మస్తాన్‌వలి, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, ఏఎంసీ డైరెక్టర్లు నాగూర్‌వలి, రహిమాన్, పండ్ల ఖాదర్, గ్యాస్ సందాని, జిలానీ పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక డీజీపేట రోడ్డులోని ఈద్గా మైదానానికి సీఎస్‌పురానికి చెందిన ముస్లింలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు అత్యధిక సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలతో ఈద్గాప్రాంతం జనసంద్రంతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేక ప్రార్థనల్లో వైఎస్సార్‌సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కోఆప్షన్ పఠాన్ మహబు, డాక్టర్ షేక్.గౌస్, షేక్.హుస్సేన్, షేక్.ఖాజా, మోరం మొరార్జి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని నందనవనం, హనుమంతునిపాడు, వాలిచర్ల, వీరరాంపురం, జమాన్ ఖాన్ పల్లి, కొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, లింగంగుంట్ల గ్రామాల్లో రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పామూరు: పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను ఈద్గాల్లో, మసీదుల్లో ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్‌పురం రోడ్డులోని ఈద్గా మైదానానికి పామూరుకు చెందిన ముస్లింలతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు అత్యధిక సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఏయంసీ వైస్‌చైర్మన్, ముస్లిం నాయకులు షేక్.చాంద్‌బాషా, వైస్ ఎంపీపీ షేక్.రోషద్ నివాసంలో జరిగిన వేడుకల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, పువ్వాడి రాంబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కోఆప్షన్ సభ్యుడు షేక్.నాయబ్‌రసూల్, సభ్యుడు షేక్.అబ్దుల్, షేక్.బారాషరీఫ్, ఎంపీటీ నాయబ్‌రసూల్, షేక్.షంషూర్, షేక్.హాజీగౌస్, ముస్లింలు పాల్గొన్నారు.

సింగరాయకొండ(మర్రిపూడి): రంజాన్ వేడుకల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్‌సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. సింగరాయకొండ ఈద్గమిట్ట, సోమరాజుపల్లి పంచాయతీ పకీరుపాలెం దర్గాల వద్ద జరిగిన వేడుకల్లో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. తరువాత ముస్లింలను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ పటేల్, షేక్ కరీం, పఠాన్ రియాజ్, షేక్ సుల్తాన్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. గత నెల రోజుల నుంచి నిష్ఠతో కొనసాగించిన కఠిన ఉపవాస దీక్షలను గురువారంతో విరమించారు. తెల్లవారుజాము నుంచే ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ సందర్భంగా మసీదు ప్రాంతంలో పేదలకు స్వీట్లు పంచారు.



పొన్నలూరులో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



కొండపి: ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



నందనవనంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



సీఎస్‌పురం ఈద్గావద్ద దువాలో పాల్గొన్న ముస్లింలు

కొండపి (మర్రిపూడి): రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉపవాస దీక్షలు ముగించుకొని ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద సంఖ్యలో అల్లాను ప్రార్థించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

టంగుటూరు: మండలంలోని రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. టంగుటూరులోని ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న ఈద్గా వద్ద మంత్రి సురేష్, నియోజకవర్గ పరిశీలకుడు రాచగొర్ల పిచయ్య యాదవ్ ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

జరుగుమల్లి: రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చదువుకొని పేదలకు దానాలు చేశారు.



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్ తదితరులు

పూలే అడుగుజాడల్లో నడుద్దాం



పామూరులో నివాళులర్పిస్తున్న నేతలు

టంగుటూరు: స్థానిక బొమ్మల సెంటర్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య వ్యాప్తి ద్వారా సాంఘిక అసమానతలు తొలగిపోతాయని పూలే భావన అని, ఆయన అడుగుజాడల్లో అందరం నడుద్దామన్నారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్ము కొటేశ్వరరావు, ఎంపీటీసీ ప్రభుదాసు, తేల్ల డేవిడ్, దేవరపల్లి వరుణ్ పాల్గొన్నారు.

స్థానిక బొమ్మల సెంటర్‌లో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్‌మాదాసి వెంకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, బొడపాటి అరుణమ్మ, బొట్ల రామారావు, బొడ్డు శ్రీనివాసరావు, సోమేపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: జ్యోతీబా పూలే అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతీబా పూలే జయంతి సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, కాకు నాగేశ్వరరావు, పోతల రమేష్, శ్రీరాం శ్రీను, ఎ.సత్యంరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, చెనికల శ్రీనివాసులు, ఎం. అనంతరెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, షేక్.గయాజ్, పిన్నిక రత్తయ్య, గంధం బాస్కర్, జొన్నలగడ్డ ప్రహ్లాద పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద గల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. న్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి, పిల్లి లక్ష్మి నారాయణరెడ్డి, కటికల వెంకట రత్నం, చింతంగుంట్ల కిషోర్, చింతం శ్రీను, పెన్నా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



నుచ్చుపాదలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హుసేన్‌రెడ్డి, రామిరెడ్డి

పామూరు: మండలంలోని నుచ్చుపాదలో టీడీపీకి చెందిన పలు కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కానపురం పెదమాల కొండయ్య, మాల్యాద్రి, కాటం మాలకొండయ్య, కే.జగన్, కొలూరి పెదహజరత్తయ్య, శీలం తిరిపాలు, శీలం వెంకటేశ్వర్లు, తిరుపతి, చేవూరి బాలయ్యలతో పాటు పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ, కులం, మతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై పార్టీలో చేరామన్నారు. పార్టీ బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయబాస్కర్‌రెడ్డి, పిన్నిక రత్తయ్య, అంబటి కొండారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ చెనికల శ్రీనివాసులు, షేక్.గయాజ్, పాలేటి ప్రేమ్‌కుమార్, పోతల రమేష్‌బాబు, గుడిమెట్ల వేణుగోపాల్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారిపాలెంలో ఇంటింటి ప్రచారం



అమ్మవారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు

గుడ్లూరు: కందుకూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూధన్‌యాదవ్ కుమారుడు లక్ష్మీనారాయణ మండలంలోని అమ్మవారిపాలెంలో గురువారం రాత్రి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటికి వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాను ఇంటికే చేర్చారన్నారు. ఈ సంక్షేమ పథకాల ఒరవడి మళ్లీ ఇలానే కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్‌కు, పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఇద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. జెడ్పీటీసీ కోరిశపాటి బాపిరెడ్డి, బిళ్లా రమణయ్య, నాయకులు సుధాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, హనుమారెడ్డి, ఇజ్రాయిల్, అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

29 మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండపి(మర్రిపూడి): మండలంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణబాజీ బాబు తెలిపారు. మండల కేంద్రమైన కొండపి నుంచి మద్దులూరు పోయే మార్గంలో చికెన్ పకోడి బండి వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడిలో మద్యం అమ్ముతున్న షేక్.రఫీ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద 29 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న దద్దాల నారాయణ



ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రజలు


- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ

పీసీపల్లి: సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామని వైఎస్సార్‌సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లిలో గురువారం ఆయన పర్యటించారు. పార్టీ సీనియర్ నాయకుడు బద్దెల రత్నారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మక్కపల్లి, అడవిపల్లిలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దద్దాల నారాయణకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఇటీవల మండలంలో జరిగిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర సందర్భంగా పీసీపల్లిని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చేందుకు సీఎం జగన్ సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా నిమ్జ్ పరిధిలో భూములు కోల్పోతున్న వారందరికీ మళ్లీ అధికారంలోకి రాగానే నష్టపరిహారం అందజేస్తామన్నారు. పాలేటిపల్లి రిజర్వాయర్‌కు కాలువలు ఏర్పాటు చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని తెలిపారు.

ఉగ్ర వ్యాఖ్యలపై ఆగ్రహం

టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఇటీవల వృద్ధులపై మాట్లాడిన వ్యాఖ్యలపై పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఉగ్ర చేసిన వ్యాఖ్యల వీడియోను ప్రజలందరికి మైక్‌లో వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధులకు అందిస్తున్న రూ.3000 పింఛన్‌పై ఉగ్ర అహంకారపూరితంగా మాట్లాడటాన్ని ఖండించారు. ఇటువంటి వ్యక్తిని తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి, వెలిగండ్ల, పీసీపల్లి జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఎంపీపీ జపన్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పరిమి వెంకట నారాయణ, సొసైటీ బ్యాంకు చైర్మన్ పోలు జయరామిరెడ్డి, లక్ష్మక్కపల్లి సర్పంచ్ మచ్చ మాలకొండయ్య, సర్పంచ్‌లు రాజశేఖర్‌రెడ్డి, శ్రీను, జేమ్స్, మోహన్, నాయకులు మారువ నరసింహారెడ్డి, బాలయ్య చౌదరి, బ్రహ్మయ్య చౌదరి, రమేష్, మహేష్, శ్రీకాంత్, మాలకొండయ్య, దత్తాత్రేయ, అంజిరెడ్డి, భాస్కర్, లింగాలదిన్నె నర్సారెడ్డి, అలవల నరసింహారెడ్డి పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి



కరేడులో ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా లక్ష్మి

ఉలవపాడు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తన భర్త బుర్రా మధుసూదన్ యాదవ్, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిలను గెలిపించాలని బుర్రా సతీమణి లక్ష్మి కోరారు. కరేడులో గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులు గెలిస్తేనే ప్రతి ఇంటికి మేలు జరుగుతుందని తెలిపారు. ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అలాంటి పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పేదలు, రైతులు, మహిళలు, వృద్ధులు అందరూ సంతోషంగా ఉండాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని బుర్రామధుసూధన్ యాదవ్ అభివృద్ధి వైపు నడిపిస్తారని హామీ ఇచ్చారు. ముందుగా ఆమెకు కరేడు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమృత విద్యాసంస్థల చైర్మన్, వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు కేశవరపు వెంకటశేషమ్మ అమెకు ఘనంగా స్వాగతం పలికి ప్రచారంలో పాల్గొన్నారు. జెడ్పీటీసీ చేవూరి అరుణ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కృష్ణారావు, ఎంపీటీసీ పోకూరిలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సుందరమ్మ, మండల కన్వీనర్ పోతురాజు, జేసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరావు, గ్రామ కన్వీనర్ సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

దాతల సాయంతో శాంతి రథం ఏర్పాటు

పామూరు: మానవత స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు దాతల సాయంతో పామూరులో శాంతి రథం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గురువారం స్థానిక చెత్తనుండి సంపద తయారీ కేంద్రంలో దాతలు హైదరాబాద్‌కు చెందిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్, మానవత సంస్థ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, రమాదేవి దంపతుల ఆర్థికసాయంతో రూ.5 లక్షలతో కొనుగోలు చేసిన శాంతి రథాన్ని వారు ప్రారంభించారు. అనంతరం స్థానిక పూలకొట్లు సెంటర్‌లో మినరల్ వాటర్ పంపిణీని ప్రారంభించారు. సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, డీవీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్ నివాళులు



టంగుటూరులో హనుమంతయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

టంగుటూరు: టంగుటూరులో పలువురికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఘన నివాళి అర్పించారు. ముత్తరాశిపాలెంలోని పరిశి హనుమంతయ్య మృతదేహానికి, సూరారెడ్డిపాలెం అరుంధతి కాలనీలో కోమ్ము ఆదాము ఆదరణ కూడికలో చిత్రపటానికి, వెలగపూడిలో అకాల మరణం చెందిన బొడపాటి రామకృష్ణ మాతృమూర్తి అనుసూయమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, తేళ్ల డేవిడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్ము కొటేశ్వరరావు, దేవరపల్లి వరుణ్, తక్కెలపాటి సుధాకర్, నర్రా శ్రీనివాసులు, అనంతవరం ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, మెండా శ్రీను పాల్గొన్నారు.